# దేశ వ్యాప్తముగా పాసుపోర్ట్ సేవ కాంప్ కార్యక్రమమును మొదలుపెట్టనున్న విదేశాంగ శాఖ

అక్టోబర్ 17, 2014

1. 18 అక్టోబర్ 2014 నుండి దేశ వ్యాప్తముగా పాసుపోర్ట్ సేవ కాంప్ కార్యక్రమమును ప్రారంభించుటకు విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ తన ఆమోద ముద్ర వేశారు. తన సేవలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలని ప్రజల కొరకై విదేశాంగ శాఖ ఉద్దేశించిన చర్యల్లో మరొకటి అయిన ఈ కాంప్, పాసుపోర్ట్ సేవ కేంద్రాలకు (PSK) దూరముగా నివశిస్తున్న ప్రజల సేవకై ఉద్దేశించబడింది.

2. భారత్ లో ప్రస్తుతం పాసుపోర్ట్ సేవ యంత్రాంగము లో భాగముగా 37 పాసుపోర్ట్ ఆఫీసులు, విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయం (CPV విభాగము) మరియు అండమాన్ మరియు నికోబార్ ద్వీపాల అడ్మినిస్ట్రేషన్ ఉన్నాయి. దేశములో 77 PSK లు అదనపు పాసుపోర్ట్ ఆఫీసులు గా పని చేయడం మొదలుపెట్టడంతో ఈ నెట్వర్క్ అనూహ్యాముగా పెరిగింది. విదేశాలలో నివశిస్తున్న భారతీయులకు, అక్కడ వున్న 183 భారత రాయబార కార్యాలయాలు పాసుపోర్ట్ మరియు ఇతర పత్రాల జారీ సేవలు అందిస్తున్నాయి.

3. ఈ కొత్త ఆధునీకరించబడ్డ పద్ధతిలో, ప్రజలు తమ పాసుపోర్ట్ దరఖాస్తులు ఆన్ లైన్ లో పూర్తి చేసి, ఫీజు జమ చేసి, తమ పాసుపోర్ట్ దరఖాస్తు కు సంబంధించిన ఫోటోలు మరియు బయో-మెట్రిక్స్ PSK లో స్వయముగా ఇవ్వటానికి అవసరమైన అపాయింట్మెంట్ తీసుకుంటారు. ఇప్పుడు మొదలైన కాంపులలో కూడా పాసుపోర్ట్ దరఖాస్తులు అంగీకరించటానికి PSK లో అంగీకరిస్తున్న పద్ధతిలోనే అంగీకరిస్తారు. అవసరపడితే ఉపయోగపడేందుకు, దరఖాస్తుదారులు వారి వెంట లైట్ బాక్గ్రౌండ్ తో తీసిన తమ రెండు ఫోటోలు వుంచుకొనుట మంచిది. పత్రాలను తనిఖీ చేసేందుకు

మరియు సులభముగా దరఖాస్తులు జమ చేసేందుకు దరఖాస్తుదారులకు సరైన సలహా ఇచ్చేందుకు పాసుపోర్ట్ అధికారులను కాంపులలో డెప్యూట్ చేయటం జరుగుతుంది. కాంపుల గురించి మరింత సమాచారము పాసుపోర్ట్ పోర్టల్ : www.passportindia.gov.in నుంచి పొందచ్చు.

4. అక్టోబర్ నెలలో, ఆగ్రా, అలహాబాద్, కడలూర్, డామన్, ఇండోర్, జంషెడ్ పూర్ , కర్వార్, కరీంనగర్, లక్షద్వీప, సిలిగురి మరియు వరంగల్ లో పాసుపోర్ట్ సేవ కాంపులు ఏర్పాటు చేయనున్నారు. ప్రజల నుండి వచ్చే స్పందన చూసి, దేశములలో మిగతా అనేక చోట్ల ఇలాంటి కాంపులు ఏర్పాటు చేయాలని విదేశాంగ శాఖ యోచిస్తోంది.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 17, 2014